నాడు రచయితనని పొంగిపోయాను నేను. నేడు రచయితను కానని కుంగిపోతున్నాను.

నిలువుటద్దం ముందు ఓసారి నన్ను నేను పరీక్షగా చూసుకుంటే పరస్పర విరుద్ధమైన నా ప్రతిబింబాలు రెండు కనిపిస్తున్నాయి ఇప్పుడు. మొదటి ప్రతిబింబం మంచుతెర వెనక ప్రకృతిలా అలుక్కుపోయి అస్పష్టంగా ఉంది. రెండో ప్రతిబింబం మాత్రం వికృతరూపంలో వికటాట్టహాసం చేస్తోంది. ఆ వికటాట్టహాసంలోనే ఉంది నాకు సంబంధించిన నగ్నసత్యం.

నిజంగా నేను రచయితనైతే అంతపని చెయ్యటానికి సాహసించగలిగేవాణ్ణా? నాలోని రచయిత చెయ్యనిచ్చేవాడా? నేనీ ఆత్మక్షోభ అనుభవించవలసి వచ్చేదా?

నా చుట్టూ ఓ పెద్ద సమాజం ఉంది. భిన్నభిన్న మనస్తత్వాలతో నిండిన సమాజం అది. ధనికులు, నిర్ధనికులు; ఉత్తములు, పాపులు; దుర్మార్గులు, సన్మార్గులు; బుద్ధిమంతులు, బుద్ధిహీనులు; దొంగలు, దొరలు — ఇలా అసంఖ్యాకం!

ఒక వర్గంవారికి — వారు ఏ వర్గానికి చెందినవారయినా — కొన్ని గుణగణాలు ఆపాదించడం అర్థంలేనిది. ఏ వర్గంవారయినా మనుషులలో ఉండే మంచి చెడ్డలు అందరిలోనూ ఉంటాయి. పైగా ఎవరిలోనయినా చెడు, బలహీనత గోచరించినట్లుగా మంచి కనిపించదు. దీనిని విస్మరించడం అనర్థాన్ని కోరి తెచ్చుకొనడమే.

# నేను రచయితను కాను

## అవసరాల నారాయణరావు

ఒక్కొక్క వ్యక్తికీ వెనకాల గంపెడు చరిత్ర! పుట్టెడు పురాణం! చేసిన పుణ్యకార్యాలు, ఒడిగట్టిన పాపాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, సాధించిన విజయాలు, పొందిన పరాజయాలు, జీర్ణించుకున్న కష్టాలు, అనుభవిస్తున్న సుఖాలు — ఇలా అనేకం!

అలాంటి వ్యక్తుల ననుసరించి, వాళ్ళ వెనక ఉన్న జీవితాల అట్టడుగు లోతులలోకి దిగి, రచయితగా వాళ్ళ పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకున్నాను. వాళ్ళ స్వభావసిద్ధమైన మంచిచెడ్డలు అవలోకనం చేసుకున్నాను. సాధించిన విజయాలకు దోహదం చేసిన శక్తుల్ని అవగాహన చేసుకున్నాను. పొందిన పరాజయాలకు కారణాలను వెతికి పట్టుకున్నాను. ఎదుర్కొంటున్న సమస్యలను చిత్తశుద్ధితో చేతనైనంతమట్టుకు పరిష్కరించి పెట్టాను. వాళ్ళకు ఉండే బలహీనతలు ఎత్తిచూపి, వాటినుండి బయటపడటానికీ, బాగుపడడానికీ తగిన మార్గాలు చూపించాను. అవకాశం ఉన్నంతమేరకు చెడు మంచిగా మార్చాను. మంచిని మరింత మంచిగా పెంపొందించాను. ఇలా నా రచనావ్యాసంగాల ప్రక్రియలద్వారా ప్రతి మనిషి మనస్తత్వాన్నీ పరిశీలించడం ద్వారా విశ్లేషణం చేసుకుని, సమాజంలో ఉన్న కుళ్ళు ప్రక్షాళితం చేసి, మానవ జీవితానికో ఉత్కృష్టమైన అర్థాన్నీ, ఉత్తమత్వాన్నీ ఆపాదించగలిగినందుకు రచయితగా నాడు గర్వించాను.

మరి, నేను? రచయితగా మానవజాతిలో ఉన్న ఏ బలహీనతల్ని నిర్మూలించానో ఆ బలహీనతలకే నేను బలి అయిపోయానని కుంగిపోతున్నాను. లోకానికి నేను చాటిన మంచిని నేనే పాటించలేకపోయాననీ, నైతికంగా పతనం అయిపోయాననీ చింతిస్తున్నాను. కర్తవ్యబోధ చేశాను గాని, కర్తవ్యపాలన బాధ్యత విస్మరించానని కుమిలిపోతున్నాను. సమాజాన్ని ప్రక్షాళితం చేశాను గాని, నన్ను నేను చేసుకోలేకపోయానని ఖిన్నుణ్ణి అవుతున్నాను.

నేను బదిలీమీద హైదరాబాదు వచ్చి మూడు నెలలు అయిందేమో!

తిరగ్గా తిరగ్గా ఓ చోట యాభై రూపాయలకు ఓ చిన్న ఇల్లు దొరికింది. ఇల్లు చిన్నదే లేనేం లే, చెట్లూ అవీ ఉన్నాయి చుట్టూ. వాతావరణం అదీ చక్కగా, చల్లగా ఉంటుందని చేరాను.

మా ఇంటికి దగ్గరలో పది పన్నెండు ఫ్యాక్టరీలున్నాయి. మా చుట్టుపక్కల ఉండేవాళ్ళంతా ఎక్కువగా ఆయా ఫ్యాక్టరీలలో పనిచేసేవాళ్ళే.

రోజూ సాయంత్రం అయిదయ్యేటప్పటికల్లా ఆ ఫ్యాక్టరీలలో పనివాళ్ళంతా బిలబిలమంటూ వచ్చి, కనిపించిన చెట్టుకిందల్లా నలుగు రైదుగురు ఓ జట్టుగా పోగై గుండ్రంగా కూర్చుంటారు.

వాళ్ళు ఇంకో అర్ధగంటకల్లా వస్తారనగానే ప్రతి చెట్టుకిందా ఓ గంప, గంపలో ఏదో ఓ తెల్లని ద్రవపదార్థంతో నిండిన చిన్ని సీసాలు, ఇంకో గంపలో ఇన్ని పచ్చిమిరపకాయ బజ్జీలు పెట్టుకుని కాచుకుని కూర్చుంటారు కొంతమంది, ఆ ఫ్యాక్టరీ కార్మికుల కోసం అని.

వాళ్ళు రావటం తడవుగానే మనిషికో సీసా చేతికిచ్చి, ఓ ఆకులో ఇన్ని బజ్జీలు పెట్టి ఇస్తారా గంప కాంటీన్‌వాళ్ళు.

కార్మికులు బజ్జీ ఇంత ముక్క కొరుక్కోవటం, సీసా ఎత్తి గుక్కెడు గొంతులో పోసుకుంటూండటం — అదే పద్ధతి ఒక్కొక్కళ్ళు రెండేసి సీసాలు పట్టించేదాకా రోజూ మా చుట్టూ, అదే తతంగం. ఒక్కొక్క గుంపూ చూడడానికి కార్తీక మాసంలో వనభోజనం పార్టీలా ఉంటుంది. మాకు ప్రతినిత్యమూ కార్తీక మాసమే! సదా విందు భోజనమే — పార్టీలతో, మేం మినహాగా.

ఆవేళ ఆదివారం. ఉదయం తొమ్మిది అవుతూంది. టేబిల్ ముందు కుర్చీలో కూర్చుని ఏదో వ్రాసుకుంటున్నాను.

"అక్కయ్యగారూ! అక్కయ్యగారూ!" గుమ్మంలో ఎవరో పిలుస్తూన్నట్లయింది.

'ఎవరూ? అక్కయ్యగారా? నాకు తెలిసి ఉన్నంతవరకు ఈ చుట్టుపక్కల మా ఆవిణ్ణి ఆ వరసతో పిలిచేవాళ్ళు ఎవరూ లేరే!' అనుకుంటూ కుర్చీలోనుంచే కొంచెం వంగి, వీధి గుమ్మంవైపు తొంగి చూశాను ఎవరు చెప్మా అని.

దగ్గరగా వేసిన వీధి తలుపు రెక్క కొంచెం ముందుకు తోసి, ఆ సందులో నిలబడి ఉందో యువతి. పాతికేళ్ళుంటాయి. దబ్బపండులాంటి పచ్చని శరీరం. పరువం పరవళ్ళు తొక్కుతున్న అవయవపుష్టి! చూడ ముచ్చటైన వదనం. విశాలమైన కళ్ళు. నవ్వితే సొట్టలు పడే బుగ్గలు.

కట్టుకున్న ముదురు ఊదారంగు చీర బూడిద రంగు తేలిపోయి వెలవెలపోతున్నా, తొడుక్కున్న జాకెట్టు అక్కడక్కడ అతుకులతో తెరచాప గుడ్డలా ఉన్నా, స్వతహాగా ఆమెది ఆకర్షణీయమైన విగ్రహమేమో, అవి అంత పెద్ద లోపాలుగా కనిపించలేదు. కానీ, అవి ఆమె దీనస్థితి వేలెత్తి చూపెడుతున్నాయి.

కన్నార్పకుండా ఆమెవైపు అలాగే చూశాను ఓ క్షణం పాటు. అంత అందాన్ని ఇచ్చిన దేవుడు ఐశ్వర్యాన్ని కూడా ఇస్తే ఏం పోయిందీ, చుప్పనాతితనం కాకపోతే! ఒకటిస్తే, ఇంకోటి ఇవ్వడు! అన్నీ ఇస్తే మానవులెవ్వరూ తన మాటే పటించుకోరని భయమో ఏమో!

అప్రయత్నంగా ఆమెకూడా నావైపు అలాగే చూసి, సిగ్గుపడి, చటుక్కున రెండో రెక్క చాటుకు పోయి నిలుచుంది.

"మైథిలీ! చూడు, నీకోసం ఎవరో వచ్చారు." వంటింట్లో ఉన్న మా ఆవిణ్ణి కేకేశాను, కుర్చీలోనించే.

"ఎవరూ?" వీధి గుమ్మం దగ్గరికి వెళ్ళింది మైథిలి.

తలుపు చాటునుంచి కొంచెం ఎదరకి వచ్చి, "నేనండీ... ఈ వీధి చివర ఇంట్లో ఉంటున్నాం." హీనస్వరంలో అంది, ఆ వచ్చిన యువతి.

"ఊహూ!" ఊకొట్టేసి ఊరుకుంది మైథిలి.

ఇద్దరి మధ్య నిమిషంపాటు నిశ్శబ్దంగా ఉంది.

"ఎవరు మీరు?" మా ఆవిడే అడిగింది, ఏదో ఒకటి అడగాలి కదా అని. తనెందుకు వచ్చిందో ఆ యువతి చెప్పకపోయె, మరి.

"బ్రాహ్మలం అండీ!"

"మీ పేరూ?"

గుమ్మంలో నుంచోబెట్టేసి మాట్లాడేస్తోంది మా ఆవిడ. ఆమె బట్టలూ, ఆమె వాలకమూ చూసి లోపలికి రమ్మని కూర్చోమనటానికి తగనిది అనుకున్నదో ఏమో!

"సుబ్బులండీ!"

'ప్చ్! రూపానికి తగట్టు లేదు పేరు.' ఎందుకో నాకు బాధ అనిపించింది.



“ఓహో!” మైథిలి [illegible]ంది.

మళ్ళీ ఇద్దరి మధ్య నిశ్శబ్దం నిలిచింది కొంత పాటు.

ఫలానా అందుకు వచ్చానని ఆ సుబ్బులు చెప్పదు. మీరు వచ్చిన పనేమిటో అని సూటిగా మైథిలి అడగదు.

“మీవారు ఏం చేస్తూంటారు?”

‘మనిషి చూస్తే కలవారి బిడ్డలా ఇంత అందంగా ఉంది. వేషం చూస్తే ఇంత వికారంగా ఉంది, పేదరికాన్ని చాటుతూ. ఈ పరస్పర వైరుధ్యాలకు కారణం ఏమై ఉంటుంది చెప్మా? ఒకవేళ మొగుడు తీరువ లేనివాడా?’ మైథిలి అలా అనుకొని ఉండాలి.

సుబ్బులు కొంచెంసేపు తటపటాయించినట్టుంది. వెంటనే సమాధానం రాలేదు.

“ఆయన ... ఆయ ... ఆయనకి కొంచెం స్థిరం తక్కువండీ!”

సుబ్బులుకు మాటలు కొంచెం తడబడ్డాయి. తుతో ఏదో బాధకూడా ధ్వనించింది.

నా ప్రాణం చివుక్కుమంది ఒక్కసారి.

“అయ్యో, పాపం!” మైథిలి సానుభూతి చూపించింది.

క్షణంసేపు ఇద్దరూ మాటాడలేదు.

తరవాత సుబ్బులే అంది, “రెండు రూపాయలుంటే ఇవ్వండి. రెండు మూడు రోజులలో ఇచ్చేస్తాను. ఇంటో బియ్యం నిండుకున్నాయి” అని.

ఆమె అడగలేక అడగలేక అడుగుతూన్నట్టు నిపించింది నామటుకు, అక్షరాక్షరానికి ఆపటాన్నిబట్టి చూస్తే.

ఆమె ఎవరో ముక్కూ మొహం మాకు తెలీదు. మేం ఎవరమో ఆమెకు తెలీదు. అంత సాహసించి, అపరిచితుల్ని అప్పు అడగటానికి — అందులో ఒకటో తారీఖు వెళ్ళి వారం తిరక్కుండా — ఎలా వచ్చిందో మైథిలికి అనుమానం వచ్చిఉండాలి.

‘ఆమె వాలకాన్నిబట్టి చూస్తే అప్పు తీర్చే ఇదిలో కనిపించటంలేదు. ఇచ్చి, తిరిగి మన డబ్బు మనకు రాలేదని ఎందుకు బాధపడటం? లేదంటే పోతుంది.’ లోలోపలే అనుకుంది కాబోలు మా ఆవిడ.

“లే...దం...డీ!” మొహం పేలవంగా పెట్టి, నొచ్చుకుంటూ చెప్పింది మైథిలి.

ఉండీ ఇవ్వటానికి మనసొప్పటం లేదన్న ధ్వని మైథిలి గొంతులో నాకుమట్టుకు వినిపించింది.


అది గ్రహించుకోలేనంత అమాయికురాలు కాదనుకుంటాను సుబ్బులు. కాకపోయినా, అలాంటి సమాధానం ఎదురువస్తుందని బహుశః వచ్చేముందే ఊహించుకొని ఉండాలి కూడా.

మైథిలి కుతిత్తంబుద్ధి కాకపోతే...ఇవ్వకూడదా? వారం రోజుల్రకితం తెచ్చి తన చేతిలో నేను పోసిన మూడు వందలూ అప్పుడే అయిపోయాయా? వీధి చివరన పది ఇళ్ళ అవతల ఉంటున్నాం అంటూంది. దాయి! వెళ్ళి చూసి, ఒకవేళ అంతకీ ఇవ్వకపోతే, వెళ్ళి మా రెండు రూపాయలూ మాకు పారెయ్యమని అడగవచ్చుగా!

“పోనీ, ఒక్కటైనా ఉంటే ఇవ్వండి! మీ డబ్బు ఎక్కడికీ పోదు.” సుబ్బులు ప్రాధేయపడింది, మొహం దీనంగా పెట్టి.

*నా హృదయం ఆర్ద్రమైంది.*

## ఇంకా పొడుగు ఎదగండి




నూతన శాస్త్ర పద్ధతులతో, వ్యాయామములతో ఎక్కువ పొడుగు పెరుగుటకు, ఆరోగ్యవంతులు కండి. స్త్రీ, పురుషులకు ఎల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి లేదు. వివరములు ఉచితం.

TOTAL HEALTH
Azad Market (A.P.V.)
Delhi-6.



## శుభవార్త



మొండివ్యాధులకుకడుపు నొప్పి, తల నొప్పి, చర్మ వ్యాధులు, పండ్ల వ్యాధులకు ప్రత్యేక చికిత్స. నాటి పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. ప్రతి జిల్లా ముఖ్య కేంద్రాలలో మా నాడీ ప్రవీణులతో సలహాలు. మీ జిల్లా తేదీ కొరకు వ్రాయుండి.

డా॥ పూన్ ప్రొఫెసర్,
చిక్కడపల్లి, హైదరాబాద్—4 (H.O.)

—SWASTIK



## తప్పక చదవండి!

### యద్దనపూడి సులోచనారాణిగారి రచనలు

| | | |
|---|---|---|
| విజేత—జ్యోతి సీరియల్ | | రు. 6—00 |
| సెక్రటరీ | ,, ,, | రు. 6—00 |
| బహుమతి | కథలు | రు. 5—00 |
| జ్యోతి | .... | రు. 5—00 |
| నేను రచయిత్రిని కాను ... | | రు. 5—00 |

### కొమ్మూరి వేణుగోపాలరావుగారి సరికొత్త నవల...

| | | |
|---|---|---|
| నివేదిత | ... | రు. 6—00 |

### కొండముది శ్రీరామచంద్రమూర్తిగారి ఆంధ్రపత్రిక సీరియల్

| | | |
|---|---|---|
| కరుణ | ... | రు. 6—00 |

పూర్తి సెటు కావలసిన రు. 35/—లు. సులోచనారాణిగారి రచనలు రు. 25/—లు. పైగా కావలసిన వాటి ధర ఎం. ఓ. ద్వారా పంపినచో పోస్టు ఖర్చులు ఉచితం.

**నవభారత్ బుక్ హౌస్,**
ఏలూరురోడ్, విజయవాడ—2.


విదురుగా మాటాడుతున్న ఆ భవనంలో ఎంత మనిషి చేసినా తీరని అన్యాయం! ఇక్కడ? ఓ పూట గడిస్తే రెండో పూట గడవని దారిద్ర్యం. భగవాన్! సృష్టికర్తవైన నీకే ఇంత పక్షపాత బుద్ధేమిటి? నీ దృష్టిలో మానవులంతా సమానులు కారా? అందర్నీ ఒకేరీతిగా సృష్టిస్తే నీకేం పోయింది? నా ఊహా చేసిటో పిచ్చి పిచ్చిగా సెన్నాయి.

"లేదండి! ఉంటే ఇవ్వనా ... పదిసార్లు అడిగించు కోవాలా?"

మైథిలి గొంతులో కొంచెం కరుకుతనంకూడా వినిపించి దీనాను.

"సరే, రెండు సొవుల బియ్యం పెట్టించండి. తేగానే ఇచ్చేస్తాను."

అంతకు ముందు అడిగినప్పుడు సగం చచ్చి అడిగింది. ఇప్పుడు ఆ మిగతా సగంకూడా చచ్చిపోయి అడిగింది సుబ్బులు.

ఇదికూడా లేదనేస్తుంది మైథిలి, నాకు తెలుసు. ఎంత ఇచ్చింది పడకపోతే అంతలా ప్రాధేయపడు తుంది ఆమె? లేకపోతే...అభిమానాన్ని చంపుకుని అంత ఇదిగా ఒకళ్ళని చెయ్యి చాచి కాళ్ళా వేళ్ళా పడటం సరదా ఏమిటి ఎవరికైనా? నాకు చాలా బాధ అనిపించింది మైథిలి పైఇరికి.

"నిన్న సాయంత్రం తెచ్చినదాంట్లోవి ఇయ్యవే. బాగా చెయ్యకపోతే ఏంతే? బాగు చేసుకోవాలని చెప్పు!"

మా ఆవిడ నోటమ్మట లేదన్న శబ్దం రాకుండానే నే వసేశాను ఆ ముక్కలు తెగించేసి.

నాకు తెలుసు, సుబ్బులు వెళ్ళిపోయాక మా ఆవిడ నన్ను సేడి పాకం పెట్టేస్తుందని. అయినా, నా కేదో బాధ అనిపించి అనేశాను.

ఇక తప్పనిసరి అయి, సణు పెండుకుంటూ రెండు సొవుల బియ్యం — ఇంకా రెండు గింజలు తక్కువే ఉండేలాగే — కొలిచి, బుట్టలో పోసి సెట్టుకు వెళ్ళింది మైథిలి.

సుబ్బులు తన కొంగు ఓసి, ఆ కొసా ఈ కొసా పట్టుకుని విప్పి జోలెలా చెయ్యగా, మైథిలి బియ్యం దంటుగా ఒంపింది.

"గ్రుంటకింపరు, అక్కయ్యగారూ! లేకపోతే కుర్రాడు మాడిపోయేనాడు."

కృతజ్ఞత చెప్పుకుని, కొంగు కొసలు రెంగా కలిపి మూటలా ముడివేసుకుని వెళ్ళిపోయింది సుబ్బులు.

"ఆ చీరా, జాకెట్టూ, ఆ పాలకం అదీ ఎలా ఉన్నాయో చూశారా? మళ్ళీ నప్పు టయనే ఇమ్మన్నారా? అనే ధైర్యానికి ఎద్దడిగా ఉంది. ఎవరైనా ఏదైనా అడగినంతటుపు, అంట్లో ఇంటో ఇచ్చి పంపించేదాకా నిద్రపోరు. ఇలాగైతే సంసారం బాగుపడ్డట్టే!"

సీటు అలుపు వేసవచ్చి నామీద విరుచుకుపడింది మా ఆవిడ.

కట్టుకున్న చీరా, తొడుక్కున్న జాకెట్టూ సుబ్బులు మంచిదైన అనూ, నిరసిలాయిగలిగినా ఆంపినా చెయ్యవానికి మైథిలికి గొరికి కొలబద్దలు! ఎన్ని దారిద్ర్యం అడుగున ఉన్న రూపు సంస్కృతి, ఆ రూపు సంస్కృతిలో ఉట్టిపడుతూన్న సౌమ్య ప్రలిక సంపద ఆమెకు అక్కర్లేదు! మనిషి విలువన్నీ వేసుకున్న వలువలే నిర్ణయించిపెట్టేటట్లయితే, మానవ జాతిని మూడు పువ్వులు కన్నీరుగాక.

"నీ మొగుడుకూడా ఆవిడ మొగుడులాంటి వాడైతే, తెలిసివచ్చేది. ఇంతా చేస్తే రెండు సొవుల బియ్యం. పోతే పోనియ్. అంతకీ అవసరం అయితే రెండు పూటలు రాత్రి ఫలహారం చేశాం అనుకుంటాం. దిబ్బరొట్టె తిని, శనివారాలు చెయ్యటంలా?"

"రచయితలు కాదూ? మాటలకు వేరే తడుము కోవాలా?" విసురుగా ఓ చిన్న కాంప్లిమెంటు నా మొహాన విసిరికొట్టేసి వెళ్ళిపోయింది మైథిలి.

ఆ తరవాత ఎందుకోగాని నా మనస్సు వ్రాతప్రతి మీద లగ్నం కాలేదు. చేతిలో ఉన్న కలాన్ని మూసి టేబిల్‌మీద పడేసి, వెళ్ళి మంచంమీద ఒరిగిపోయాను. అక్కడా నా మనస్సు కుదురుగా నిలబడలేదు. రచయితగా నా మనస్సు సుబ్బులు చుట్టూ పరిభ్ర మించింది.

'అంత అందమైన సుబ్బులు శుభ్రమైన చీర కట్టుకుని, మంచి జాకెట్టు తొడుక్కుని, తల దువ్వుకుని, మల్లెపూల చెండు తురుముకుంటే నాకనిపిస్తోంది ఉంటుంది! కాని, ఈ దుస్థితిలో ఉండ టానికి కారణం? సుబ్బులు మొగుడే అయి ఉండాలి. అన్నట్టు సుబ్బులు మొగుడు స్థిరంలేనివాడా? అంటే మతి స్థిరం లేనివాడా? సుబ్బులు మొగుడు పిచ్చివాడా? అంత అందమైన సుబ్బులుకి పిచ్చిమొగుడా? లేక పోతే స్థిరం లేనివాడనటంలో వేరే అర్థం ఏమన్నా ఉందా? ఏమన్నా చదువుకున్నాడో లేదో సుబ్బులు మొగుడు? ఉద్యోగం సద్యోగం ఏమన్నా చేస్తున్నాడా? అవేమీ లేకపోతే పట్టుకువెళ్ళిన అప్పులు ఎలా తీరుస్తా నంటుంది? ఎంత పనికిరాని మగవాడయినా చిన్నదో బుల్లిదో ఏదో నౌకరీ చేస్తూ ఉండాలి. కాని, చెప్పిం దేమో విద్యాపాకం చెయ్యటం లేదేమో? జీతం ఇంటికి తెస్తాడా? తాగుడూ వాగుడూ దుర్వ్యసనా లేమైనా ఉన్నాయేమో? అలా ఎందుకు కాకూడదూ? కృష్ణుడిలా రాత్రి అంతా పేకాట రోజూ పాలికా నుంచే పోగొట్టుకునేవాళ్ళూ, చిప్పదాగి ఏ వెళ్ళనాదురో తూలుతూ ఇంటికి వచ్చి, తెల్లవారేసరికి లేవానికి రెక్కలిప్పి కట్టుకు గిల్లు చే పెళ్ళింపవలసివచ్చేవాళ్ళూ ఎంతమంది లేరూ? పెద్దవాళ్ళంతా కొడుకులు వెళితే సుబ్బులు మొగుడులాంటివాళ్ళు ఆ అరుగుమీదా ఈ అరుగుమీదా ఆడతారు; ఆ చెట్టు కిందా ఈ చెట్టు కిందా తాగుతారు. అసలు అలాంటి అప్రాచ్యుడికి అంత అందమైన సుబ్బుల్ని ఎందుకు కిచ్చి అన్యాయంగా గొంతుకు కోశారు, ఆ తల్లి తండ్రులు? ఎవరు ఇచ్చారు? ఎరక్కపోవటం ఏమిటో నా బొంద? బెదిరితక్కువ మాట. పిల నిచ్చుకునేవాళ్ళు కుర్రాడు ఉత్తముడేనా? దుర్వ్యసనాలూ అవీ ఏమీ లేవుకదా? ఇలాంటివన్నీ చుట్టుపక్కల వాళ్ళందర్నీ అడిగి తెలుసుకోరా?

'సుబ్బులుకి ఎంతమంది పిల్లలో? ఇందాకా గ్రామా ఆ కుర్రాడు ఒక్కడేనా? ఇంకా ఎవరైనా ఉన్నా ఇంకెవరూ ఉండి ఉండరు బహుశః. లేకపోతే ఆ అంగవృష్టి ఇంకా అలా చెక్కు చెదరకుండా ఉండ పోతుందా? ఆఁ! ఆ కుర్రాడు ఒక్కడే. అదీ ఒకందుకు మేలే. ఆ బీదస్థితికి సాయం గంపెడు పిల్లలుకూడా ఉంటే ఇంక చెప్పనక్కర్లేదు. పోనీ, అంతవరకైనా మేలు చేశాడు దేవుడు. ఇకముందుకూడా పుట్ట కుండా చేసుకుంటే బావుణ్ణు. అసలే స్థిరంమారిన మొగు కాదూరా. సుబ్బులు హాయి పోగనిస్తా-

ఆ ముండావాడు? అందులోను స్థిరంమారినవాడికి మూర్ఖపు పట్టూ, జంతుబలం ఎక్కువటం కూడాను.'

సుబ్బులు సంసారాన్ని గురించి నా ఆలోచనలు పరిపరి విధాల సాగిపోయాయి. ఆమెను గురించి అన్నీ వివరాలూ తెలుసుకోవాలన్న తాపత్రయం నాలో తలెత్తి, పీక్కు తినటం మొదలుపెట్టింది నన్ను.

ఇన్ని ఆవాలు ఉంటే పెట్టమని ఓసారీ, ఓ పచ్చి మిరపకాయ ఉంటే ఇవ్వరూ అని ఇంకోసారి—ఇలా ఆవేళ సాయంత్రంలోపుగా అయిదారు సార్లయినా వచ్చి ఉంటుంది మా ఇంటికి సుబ్బులు.

అలా వరసగా వారం పదిరోజులైంది. వచ్చినప్పుడల్లా తీరికలేకుండా విసుక్కుంటూనే చేతులు విదిపేది పై పని.

ఓరోజు సాయంత్రం అలా వెళ్ళాను సుబ్బులువాళ్ళు ఉండే పక్కకు, ఏదో పని ఉన్నట్టు.

మా వీధికి చివరన ఉన్న ఇల్లది. ఓ పక్క కప్పు మీద పెంకులు బట్టతలవాడి నెత్తిమీద వెంట్రుకల్లా అక్కడక్కడే ఉన్నాయి. తూర్పువైపు వసారా పై కప్పు కూర్చుని కూర్చుని లేచినవాడి నడుంలా కొంచెం మధ్యన వంగింది. చౌడుదేరిపోయిన గోడలనించి మట్టి రాలుతూంది. శిథిలావస్థలో ఉంది ఇల్లు.

ఇంటి చుట్టూ ఓ దడి ఉంది పేరుకి. ఆమాదిరి ఈమాదిరి పశుపక్ష్యాది జంతువుల్ని నఘం వంచక్కర్లేకుండానే అప్రతిహతంగా అన్నివేళలా లోపలికి పోయి రానిస్తు.

దడి ముందున్న రొచ్చులో రెండు వరాహావతారాలు తనివితీరా పొర్లాడుతూన్నాయి. ఆడకుక్క ఒకటి తన సంతానాన్ని వెంటపెట్టుకుని దడిలోంచి లోపల ప్రవేశిస్తూంది.

"ఇక్కడుంటున్నారా?" తలుపుదగ్గర నుంచున్న సుబ్బుల్ని ధైర్యంచేసి పలకరించాను, రోడ్డుమీదనించే.

"అవునండి!" సుబ్బులు సిగ్గుపడుతూనే అంది.

"ఈ కుర్రాడు మీవాడేనా?" సుబ్బులు చీరకొంగు పట్టుకుని కాళ్ళ చుట్టూ తిరుగుతూన్న మూడేళ్ళ కుర్రాణ్ణి ఉద్దేశించి అడిగాను. తెలియక కాదు, సంభాషణ తెగిపోకుండా ఉండటానికని. పైవాళ్ళ కుర్రాడైతే, ఆమె కొంగు పట్టుకుని అంత ఇదిగా ఎందుకు వేళ్ళాడతాడు?

"అవునండి! లోపలికి దయచెయ్యండి. నుంచునే ఉన్నారు."

మాటవరసకు అన్నదో, మనస్ఫూర్తిగా అన్నదో సుబ్బులు, నాకు తెలీదు. ఆ అవకాశం కోసం ఎదురు చూస్తూన్న నేను కొంచెం తటపటాయిస్తున్నట్టు నటించి, "మీవారు ఉన్నారా?" అన్నాను.

"ఆఁ, ఉన్నారండి."

లోపలికి ముందు సుబ్బులు వెళ్ళింది. వెనక నేను వెళ్ళాను.

ఎదురుగా వసారామీద ఓ కుక్కి నులకమంచం. దానిమీద ఒళ్ళు తెలీకుండగా నిద్రపోతున్నాడు ఓ వ్యక్తి. వసారా నిండా మాసిన గుడ్డలూ, చెత్తా చెదారమూ చిందరవందరగా పడి ఉన్నాయి. కుర్రాడు జీళ్ళ పాకమో ఏదో తిన్నట్టున్నాడు వసారామీద. దాని అవశేషాలు అక్కడక్కడా పడి ఉండటంమూలాన ఈగలు గోల చేసుకుంటూ తెగ ముసురుతున్నాయి. వసారాగట్టు అనుకుని కరగటోసినా వదలని మసి బారిపోయిన అల్యూమినియం గిన్నెలు అస్తవ్యస్తంగా పడి ఉన్నాయి. గుమ్మం ముందు రొచ్చులోనించి గుప్పున ముక్కు బద్దలైపోయేలా ఒకటే దుర్వాసన వస్తూంది. జేబులోనించి రుమాలును తీసుకుని మొహం తుడుచుకుంటున్నట్టు తుడుచుకొని ముక్కుకి అడ్డం పెట్టుకున్నాను.

"ఏమండీ! లేవండీ! ఆయన వచ్చారు, ఓసారి లేచి కూర్చోండి!" నులక మంచంమీద మైమరిచి నిద్రపోతూన్న మొగుణ్ణి లేపటానికి ప్రయత్నించింది సుబ్బులు.

నేను నుంచునే ఉన్నాను.

అతడు సర్వశక్తుల్నీ కూడదీసుకుని కనురెప్పల్ని విప్పటానికి విశ్వప్రయత్నం చేశాడు. కాని, అవి తెరుచుకోలేదు. అవి తన వశంలో లేవు. ఇక నోటికే పని చెప్పాడు.

"ఎవడాడు? నా గుమ్మం తొక్కటానికి వాడెవడు? సొమ్మును ముందు. దొరగారు దేవేంద్రలోకంలో విహరిస్తున్నారు. ఇప్పుడు ఇంటర్వ్యూ ఇవ్వరని చెప్పు. ఊఁ!" కళ్ళు మూసుకునే అన్నాడు సుబ్బులు మొగుడు. మాటలు ముద్దబారిపోయాయి. వాటిలో స్పష్టత లేదు.

"పొమ్మను!" అన్నప్పుడు ఉద్రేకాతిశయంతో విసిరిన చెయ్యి, ఎలాస్టిక్ దారం పటుత్వం పోయి సాగిపోయిన కారణంచేత, స్థానం తప్పి వేలాడుతూన్న ప్లాస్టిక్ బొమ్మ చెయ్యిలా, మంచం కమ్మిమీదనించి కిందికి వేలాడుతూంది.

'వేదపారాయణం చేసి జన్మ సార్థకం చేసుకోవలసిన వాడవు సురాపానం చేసి ఇలా ఆత్మహత్య చేసుకుంటున్నావు! నీకేం పొయ్యేకాలం వచ్చిందిరా, స్టుపిడ్!' అని మనస్సులో అనుకున్నాను సుమండీ, నిజం చెప్పద్దూ.

"అయ్యో, అలా అనకండి! పెద వాళ్ళు వచ్చినప్పుడు ఇదేనా మర్యాద? లేవండి! మిమ్మల్నే! ఒక్కసారి లేచి కూర్చోండి!"

ఎంతో ప్రాధేయపడింది సుబ్బులు. కాని, లాభం లేకపోయింది. అతడు మళ్ళీ తన లోకంలోకి తాను పోయాడు.

అంతా నాకు అర్థమైంది. నా ఊహాగానం చాలా వరకు నిజం అనిపించింది.

"లేపకండి! పడుకోనివ్వండి! బాగా అలిసిపోయి ఉన్నారు!" ఏమీ తెలీనట్టన్నాను, ఆమెను బాధ పెట్టటం ఇష్టంలేక. కాకపోయినా, ఆ స్థితిలో ఉన్న అతణ్ణి బలవంతాన లేపి కూర్చోపెడితేమాత్రం ఏం లాభం?

నా అమాయకత్వాన్ని ఆమె నమ్మిందో లేదో మరి, తెలీదు నాకు.

"ఎప్పుడూ ఇదేనండి వరస. నాలుగు రోజులు పనిలోకి వెడితే రెండు రోజులు నాగా. ఆ ఫాక్టరీ యజమాని నౌఖరీలోనించి తీసేస్తానని రోజూ బెదిరింపు. 'బాబూ! నాయనా!' అని వెళ్ళి నేను ఆయన్ని కాళ్ళా వేళ్ళా పడటం. సేఠ్ మంచివాడు కనక సరిపోయింది కాని, మరొకడయితే మా పాట్లు ఏమయ్యేవో! ఇక సాయంత్రం అయితే ఆ చెట్టుకింద కూర్చోవటం, సీసామీద సీసా పట్టించటం, ఇంటి కెలాగో వచ్చి

# చెలీ!

## చక్రపాణి నరసింహారావు

చెలీ!
మరిచిపోకు
నీ జ్ఞాపకాల తుఫానులో
కొట్టుకుపోనీకు!
నీకై నిలిచిన నా జీవితాన్ని
వృథా కానీకు!

చల్లని కాంతులు
ప్రసరించే నీ కళ్ళు,
నవ్వుల మల్లెలు
విరిసే నీ పెదవులు,
నీ మాటల సంగీతాలు,
నీ నున్నగ కపోలాలు
నన్ను నీ బందీని చేశాయి!

నాకు తెలుసు —
నీకూ నాకూ మధ్య
అనుల్లంఘనీయములయిన
అంతస్తుల అడ్డుగోడ లున్నాయని.

నీ వియోగం
నా జీవితోద్యానంలో
కార్చిచ్చు రేపింది!
నీ నీడలో నేను కట్టుకున్న
ఆనంద మందిరాలు
కూలిపోయాయి!
శాంతి దూరమయింది.
బ్రతుకు భారమయింది.

రా! ఒక్కసారి చాలు,
నీ సుఖాలు, అందాలు
ప్రసాదించకపోయినా
నీ బాధలు, కన్నీళ్ళు
నిట్టూర్పులు, దుఃఖాశ్రువు
లయినా
నాతో పంచుకోవా?
రావా నువ్వు?
నిన్ను మరిచిపోలేను
నీకు దూరమై జీవించలేను! ★

ప్రధానమంత్రి కరువు సహాయక నిధికి ఉదారంగా విరాళమివ్వండి

# ఇప్పుడే....
# మీ సహాయం
# అవసరం!

"మనమందరమూ ఒకే జాతికి చెందినవారము. మన మంతా ఒకే ప్రజ. బీహారు, ఉత్తరప్రదేశ్, ఇతర అనావృష్టి ప్రాంతాలలో వచ్చిన ఆపద యావద్భారతదేశానికే వచ్చిన ఆపద. మనమందరం కలసి అనావృష్టి పరిస్థితుల్ని ఎదుర్కొనాలి. కష్టసుఖాలను మనమంతా కలసి పంచుకోవాలి. ఉజ్జ్వల భవిష్యత్తుకై మనం ఐక్యంగా కృషి చేయాలి.

ఇందిరాగాంధి
ప్రధానమంత్రి

ప్రధానమంత్రి కరువుసహాయకనిధికి ఉదారంగా విరాళాలివ్వండి

విరాళాలను నగదురూపంలోకానీ, వస్తురూపంలోకానీ
ప్రధానమంత్రి కరువు సహాయక నిధి,
క్యాబినెట్ సెక్రెటేరియట్, రాష్ట్రపతి భవన్, న్యూ ఢిల్లీ—4 కు పంపండి.

DA 66/F3

ప్రధానమంత్రి కరువు సహాయక నిధికి ఉదారంగా విరాళమివ్వండి
ప్రధానమంత్రి కరువు సహాయక నిధికి ఉదారంగా విరాళమివ్వండి
ప్రధానమంత్రి కరువు సహాయక నిధికి ఉదారంగా విరాళమివ్వండి
ప్రధానమంత్రి కరువు సహాయక నిధికి ఉదారంగా విరాళమివ్వండి

## తెలుగు పాఠకులకు నూతన సంవత్సర కానుకలు!

ఇండీస్ దీవులను కనుగొనాలనే కలతో బయలుదేరి స్పానిష్ నౌకలో అనంతయానంచేసి కడకు ఒక నూతన ప్రపంచాన్నే కనుగొన్న అమర నౌకాయాత్రికుడు క్రిస్టోఫర్ కొలంబస్ మహాద్భుతగాథ.

నమ్మరాని నావికులు, పెనుతుఫానులు, అనంతసాగరంలో మూడు పర్యాయాలు అద్భుతయాత్ర.

ఈ గాథ కలకాదు— నిజం!

అనంతసాగరంలో అమర యాత్రికుడు "క్రిస్టోఫర్ కొలంబస్" చదివితే మానవశక్తిలో విశ్వాసం చిగురిస్తుంది.

మూలం: శామ్యూల్ ఇలియట్ మారిసన్, అనువాదం: ఎస్. సి. యస్. పార్థసారథి.
200 పేజీలు, గ్లేజుపేపరు, అందమైన గెటప్ వెల: రూ. 2—50

ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక పరాభవ ఉగాది నవలల పోటీలో బహుమతి పొందిన నవల "పదరంగం" పుస్తకరూపంలో వెలువడింది. రచన: కుమారి గంటి వెంకటరమణ.
అందమైన ముద్రణ: త్రివర్ణ ముఖచిత్రం 160 పేజీలు: వెల: రూ. 2—50

జనవరి 31 వ తేదీలోగా రూ 5—00 మనిఆర్డర్ చేసినవారికి పోస్టుఖర్చులు మేమే భరించి రిజిష్టర్డు బుక్‌పోస్టులో పై రెండు పుస్తకాలూ పంపబడతాయి.

ప్రతులకు:— తెలుగు వెలుగు, సచిత్ర మాసపత్రిక, విజయవాడ-2,

ఇలా పడిపోవటం — ఇలా పడిపోతున్నానంటే తెలుసుకో. ఈ తాగుడు తెలంగాణాలో కూడా నిషేధిస్తే బావుణ్ణు. కొంత కాకపోతే కొంతయినా తగ్గును." సుబ్బులు గొంతు వేదనాభరితంగా ఉంది.

అసలు విషయాన్ని దాచకుండా, ఉన్నది ఉన్నట్టు చెప్పేసినందుకు సుబ్బుల్ని లోలోపలే నేను ప్రశంసించాను. కాని, ఆమె దుస్థితి చూసిన నాకు కడుపు తరుక్కుపోయింది. ఇంటి మగవాడు సరిలయినవాడు కాకపోతే ఇలా ఏకెంత మనస్సు క్షోభ. సుబ్బుల్ని ఆ పరిస్థితిలో కళ్ళారా చూశాక బాగా అర్థమైంది.

అక్కడ ఇంకో క్షణం ఉండలేకపోయాను. ఉన్నా కొద్దీ బాధ ఎక్కువవుతుంది. నేను చెయ్యగలిగిం దేముంది?

'ఇలాంటి మగవాడితో ఏమి సంసారం చేస్తుంది, ఏ ఆడదైనా? నెలంతా కష్టపడితే వచ్చే సంపాదన, వారానికో రోజు సాయంత్రం తాగడానికే సరిపోతుంటే సుబ్బులు ప్రతి చిన్న వస్తువుకి అందర్నీ చెయ్యి చాచి అడగవలసి వచ్చిందంటే అందులో ఆశ్చర్య పడవలసిందేముంది? అనుకోవలసిందేముంది? సుబ్బులు జీవితంలో ఏం సుఖానికి నోచుకుంది? అది సంసారమా? నరకం కాని.'

ఇంటికి వచ్చేదాకా నా బుర్ర అంతా అలా ఏవో ఆలోచనలతోటే నిండిపోయింది.

తరవాత ఎప్పుడో ఆ పక్కపక్కల్నే ఉన్న పొరుగు వాళ్ళ నడిగితే తెలిసిం దేమిటంటే, మొదట్లో సుబ్బులు మొగుడు బాగానే ఉండేవాడట. అప్పుడు సుబ్బులు అతణ్ణి ప్రేమించిందిట. దరిమిలా చెడు సహవాసంవల్ల అతడు కొంచెం తాగుడుకు అలవాటుపడ్డాడుట. అది తెలిసి, సుబ్బుల్ని తన నిర్ణయాన్ని మార్చుకోమన్నారుట కన్నవాళ్ళు. "ఎవరో కిట్టనివాళ్ళు అనేకం కట్టు కథలు చెబుతారు, నమ్మివెయ్యటమేనా? నా నేమిరా మార్చుకో"మందిట సుబ్బులు. పైగా బెదిరించిందిట కూడా. అయితే, నీ ఖర్మ! అని పెళ్ళి చేశారట అప్పుడు సరి అయి. సుబ్బులు కాపరానికి వచ్చిన కొత్తలో, ఫరవాలేదు కొంచెం బాగానే ఉండేవాడట. కాని, రాను రాను ఆ దుర్వ్యసనం ఎక్కువైపోయిందిట. సుబ్బులు ఇప్పుడు అనుభవిస్తోందట! — ఇలా వాకబు చెయ్యగా తెలిసింది నాకు.

'బుద్ధిః కర్మానుసారిణీ!' — వర్ణించటానికేం? కాని, అలా అని సంకటాలలో చిక్కుకున్న ప్రతి మానవుడూ సాటిమానవుల సానుభూతికి కూడా దూరమైపోయి, దినదినానికీ దిగజారిపోతూ, జీవితాన్ని మరింత దుర్భరం చేసుకోవలసిందేనా?

'సాటి స్త్రీలు సహితం సుబ్బుల్ని చూస్తే ఎందు కంత ఈసడించుకుంటారు? సుబ్బులంటే వాళ్ళ కెందు కంత చులకనభావం? ఉన్నది లేదని, లేనిది ఉన్నదని నిప్పు వచ్చి అబద్ధాలాడతారు? ఎంత సాపాటి కొట్టి కడతారు? పరిస్థితుల ప్రాబల్యపు ఉచ్చులో చిక్కుకున్న సుబ్బులుకు చేతనైనంత సాయం చెయ్యక ఎవరి పుట్టుక్కు వాళ్ళు ఎందుకు తప్పించుకు తిరుగు తారు?'

తెల్లారుతూ, తెల్లారుతూ ఉంది.

తూర్పు దిశను సూర్యభగవానుడు రథంమీద కూర్చుని, శిరస్సుమీద పెట్టుకున్న కిరీటాన్ని నర్సు

కుంటున్నాను. ఊఁ. అంటే ఉరకటానికి సిద్ధంగా ఉన్నాయి సహస్రాశ్వాలూను.

వెలుగుతూన్న టేబిలు లైటు ముందు కూర్చుని ఏదో వ్రాసుకుంటున్నాను.

మైథిలి వంటింట్లో ఏదో పని చేసుకుంటూంది.

"అక్కయ్యగారూ! అక్కయ్యగారూ!" చనువు తీసుకుని సరాసరి వంటింటివైపు వెళ్ళింది సుబ్బులు.

'వచ్చేవా, తల్లీ? ఇప్పుడే అనుకుంటున్నా నీమాట! అప్పుడే తెల్లారిందీ మున్సిపాలిటీకి?' మైథిలికి ఒళ్ళు మండిపోయి ఉండాలి.

"కొంచెం టీపొడి ఉంటే ఓ చెమ్చాడు ఇద్దురూ, అక్కయ్యగారూ. మళ్ళీ తెచ్చుకున్నాక ఇస్తాను. ఒంట్లో బాగోలేక కుర్రాడు రాత్రి భోజనం చెయ్యలేదు. ఆకలో అని ఏడుస్తున్నాడు. ఇంత టీ అయినా కాచి పోస్తాను."

'ఉద్ధరిస్తావ్!' మైథిలి సణుక్కోకుండా ఉంటుందా?

తెచ్చుకున్నాక ఇస్తాననటమే కాని, అప్పు పట్టుకు వెళ్ళిన సరుకు నెల్లాళ్ళయినా ఎప్పుడూ తిరిగి పట్టుకువచ్చి ఇచ్చేసిన పాపాన పోలేదు సుబ్బులు. తిరిగి వస్తాయని నేను ఆశ పెట్టుకున్నదీ లేదు.

"అయ్యో పాపం! మందేమన్నా ఇప్పించలేక పోయారూ? టీ పొడా? టీ పొడికేం భాగ్యం! అందులో పిల్లాడి కంటున్నారు! చెమ్చాడు కాకపోతే రెండు చెమ్చాలు పట్టుకువెళ్ళండి!"

ఉన్నట్టుండి ఒక్కసారిగా మా మైథిలికి సుబ్బులు మీద ముంచుకువచ్చిన అభిమానానికి, ఆప్యాయతకు నేను విస్మయ చకితుణ్ణి అయ్యాను.

'ఇన్నాళ్ళకు నీలో మానవత్వం మేల్కొందే మైథిలీ!' అనుకున్నవన్నీ పైకి అనేస్తే అయినగిల మధ్య ఇంకేమన్నా ఉందా?

ఓ పక్క సుబ్బుల్లో కలిగిన మార్పుకు ముగ్ధుణ్ణి అయ్యాను. ఇంకోపక్క సుబ్బులుమీద మైథిలికి ఇంత హఠాత్తుగా అభిమానం ముంచుకు రావటానికి కారణం ఏమై ఉంటుందా? అని ఆలోచించసాగాను. కాని, నాకేమీ అంతుపట్టలేదు. ఒకవేళ ఇన్నాళ్ళూ నేను నూరి పోసిన సానుభూతి రసం, ఇప్పటికి కొంచెం ఒంటబట్టింది కాబోసు అనుకుని తృప్తిపడ్డాను.

అంతలో వంటింట్లోంచి గబగబా ఓ డబ్బా పట్టుకు వచ్చి, రెండు చెమ్చాల టీపొడి కాగితంలో వేసి ఇచ్చింది మైథిలి.

సుబ్బులు అక్కయ్యగారి మంచితనానికి తెగ పొంగిపోయింది. "అక్కయ్యగారూ! నేనోమాట అడుగుతాను, ఏమీ అనుకోకండేం?" సుబ్బులే మళ్ళీ అంది.

'ఇంకేమిటి ఉన్నాయి అడగటానికి!? ఆ చేత్తోటే ఇంత చక్కెరా, ఇన్ని పాలూకూడా ఇద్దురూ అని' — అది మా మైథిలి భావనాస్రవంతి అయిఉండాలి.

ఏమిటన్నట్టు చూసింది మైథిలి. గిన్నెలో పాలూ, డబ్బాలో చక్కెరా అప్పుడే తరిగిపోతూన్నట్టు ఆమె మొహంలో బాధ లీలగా కనిపిస్తోంది.

"అబ్బే, ఏం లేదు. మీవారెప్పుడూ ఏదో రాస్తూనే ఉంటారు! అంత ఆఫీసు పని ఉంటుందా?"

'అక్కర్లేనిదంటూ లేదీ సుబ్బులుకు! అయినేం చేసుకుంటుంటేం తన కెందుకూ పరాయి మగాడి సంగతి?' మైథిలి కొంచెం చిరాకు పడింది.

"ఆఫీసు పని కాదు. ఏవో కథలూ అవీ రాస్తూంటారు."

"ఏమిటీ! మీవారు రచయితా?" ఎందుకోగాని సుబ్బులు ఆశ్చర్యచకితురాలైంది. అంతటితో ఆపలేదు సుబ్బులు. "ఎంత అదృష్టవంతులండీ, అక్కయ్యగారూ, మీరు! రచయితలకు జాలిగుండె, లోతుచూపు, విశాలహృదయం, అందర్నీ చిత్తశుద్ధితో సాను భూతితో అర్థం చేసుకునే సంస్కారం, ప్రతివ్యక్తి జీవితం వెనకఉండే పరిస్థితుల ప్రాబల్యాన్ని అవగాహనం చేసుకునే శక్తిసామర్థ్యాలూ అవీ ఉంటాయి. రచయితలంటే మంచికీ, సంస్కృతికీ మారుపేరు."

'అధిక ప్రసంగం! అడిగింపల్లా ఇస్తున్నాం కాదూ? అందుకని ఈ పొంగవెయ్యటం! అయినా, అసలు ఇచ్చేదాన్ని నేనయితే, మధ్యను ఆయన్ని — పరాయి మగాణ్ణి — పొంగవెయ్యటం ఏమిటీ?' — ఆడదాని ట్రేడ్‌మార్క్ అసూయ, అనుమానం మా మైథిలిలో తలెత్తి ఉండాలి.

అయినా ఏం మాట్లాడలేదు మైథిలి. వదిలిపోతే చాలని చూస్తోంది.

"ఈమధ్య పత్రికల్లో ఏమైనా పడిందా, అక్కయ్యగారూ?"

> హృదయంలో అసంతృప్తి చోటు చేసుకొన్నప్పుడు శరీరం నిజంగా విధేయత చూపలేదు.
>
> —సాదీ

"ఆఁ! కిందటివారం ప్రభలో ఏదో పడింది." పెడమొహం పెట్టి అంది మైథిలి.

"కథ పేరు?"

"మనస్తత్త్వం!"

"అయితే చదువుతాను, మీకాపీ ఓసారి ఇస్తారూ?"

చేతిలో ఉన్న టీపొడి డబ్బా నా బల్లమీద పెట్టి, అక్కడున్న ప్రభకాపీ పట్టుకువెళ్ళి సుబ్బులు చేతిలో కొంచెం విసురుగా పెట్టింది మా ఆవిడ, 'ఇంక చాలు నీ వాగుడు, వెళుదూ బాబూ మమ్మల్ని చంపక' అని లోలోపలే అనుకుంటూ.

సుబ్బులు మురిసిపోతూ వెళిపోయింది.

'రచయిత అంటే ఇంత సదా ఏం ఉందా సుబ్బులుకీ! అయితే, అంతో ఇంతో సాహిత్యాభిరుచి ఉండి ఉండాలి. అంతకు రెండింతలు సంస్కారం ఉండి తీరాలి. పరిస్థితుల ప్రాబల్యానికి, బహుశః ఇలా దిగజారిపోయి ఉంటుంది మనిషి. అభిమానాన్ని చంపుకుని, అందరి ముందూ చెయ్యిచాచి బతకవలసి వచ్చింది. మరేం చేస్తుంది, కట్టుకున్నవాడు తీరువు లేనివాడైతే?'

ఉన్నట్టుండి నా దృష్టి సిగరెట్టుమీదికి పోయింది. ఎదురుగా సిగరెట్టు డబ్బా సిద్ధంగా కనిపించేసరికి నా నోరు ఊరింది. అలవాటుప్రకారం వెంటనే డబ్బా మూత తీశాను. అందులో సిగరెట్ల స్థానే టీ పొడి! ఇందుకా, సిగరెట్లు షెల్ఫ్ బాక్సులో ఒంపుకుని, డబ్బా ఇచ్చేదాకా మైథిలి చేపుకుతిన్నదీ! ఈ పెదవ డబ్బాల మీద ఉండే మమకారం మొగుడిమీద కూడా ఉండదీ ఆడవాళ్ళకు!

డబ్బాలో టీపొడి కొంచెం విపరీతమైన వాసనపోతూంది. అసలురంగు పోయి దానికేదో కొత్త రంగు వచ్చింది.

ఆత్రతతో చెయ్యిపెట్టి ఇంత పైకి తీసి, లైటు కింద కాంతిలో పెట్టి పరీక్షగా చూశాను.

'హరి వీళ్ళ దారుణం మండిపోనూ! ఈ ఆడవాళ్ళు ఎంతకైనా తగుదురు! వడపోసిన టీపొడి ఎండ పెడుతూంటే ఎందుకో అనుకున్నాను. సుబ్బులు నోరు తెరిచి అడగగానే పేద ఆప్యాయత ఒలక పోస్తూంటే ఎందుకా అనుకున్నాను. అడిగినప్పుడల్లా లేదనకుండా సుబ్బులు మొహాన ఇంత పోస్తూండ టానికనా?'

వెంటనే మైథిలిని పిలిచి మొహం వాచేలా చీవాట్లు పెడదాం అనుకున్నాను. కాని, ఏం ప్రయోజనం? మైథిలి మొహం వాచదు సరిగదా, నా నోరు నొప్పి పెడుతుందంతే.

'మీకేం, ఎన్నయినా చెబుతారు. తేరగా వచ్చాయా మనకి? నెలా రితే నప్పులా, బిల్లాలా, బియ్యాలా, టీపొడి, చక్కెర — ఒకటేమిటి అన్నింటికీ ప్రాణాలు తియ్యటమే. ఎక్కడ చస్తాను! ఒక్కసారి వడబోసిన టీపొడి ఇంక పనికి రానట్టేనా? మీరు రోజూ ఆఫీసులో మధ్యాహ్నం కాంటీన్‌లో తాగే టీ, మరగపెట్టి మరగపెట్టి, వడపోసి వడపోసి టీ పొడిలోంచి తీసిన కషాయం కాదూ? చోద్యం చెబుతారు. ఏదో పుణ్యా కని ఇస్తే.' మాటలకు మైథిలి తడుముకోదని నాకు తెలుసు.

కాని, మైథిలి చేసిన పని ఎంత మహాపాపం! అంత కంటే లేదు పొమ్మంటే ఉత్తమం కాదూ, ఆ పాపాని కొడిగట్టుకునేకంటే? లేనివాళ్ళను చూస్తే ఈ లోకానికి ఎందుకింత అలుసు? వాళ్ళు మనుషులు కారా? వాళ నాలికకు రుచులు లేవూ? వాళ్ళని చూస్తే మనుషుల్లో ఎక్కడలేని దుర్బుద్ధులూ ఎందుకు పుడతాయి? ఎంత నైచ్యానికైనా ఎందుకు పాల్పడతారు? హే భగవాన్! మైథిలి చేసిన పనికి మొత్తం మానవ జాతిమీదే ద్వేషాగ్ని రేగింది నాలో.

లైటు ఆర్పేసి, లేచి ఒళ్ళు విరుచుకుంటున్నాను.

"టెలిగ్రాం సార్!" కాకీయూనిఫారంలో ఉన్న మెసెంజర్ నా చేతికో కవరు అందించాడు.

ఎక్కడ, ఎవరికేం పుట్టి మునిగిపోతుందో అని భయపడుతూ విప్పాను కవరు.

అత్తగారికి ప్రమాదంగా ఉంది, అమ్మాయిని వెంటబెట్టుకుని వెంటనే బయలుదేరి రావలసిందని మామగారి దగ్గరనించి ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం.

శోకాలు పెడుతూన్న మైథిలిని వెంటనే ప్రయాణం చేసి రైలెక్కించాను, పెంపు పెట్టి తరవాత వస్తానని చెప్పి.

"ఇలా అదీ జాగ్రత్త! అయినదానికీ, కానిదానికీ ఆ సుబ్బులు అస్తమానం వచ్చి ఇమ్మని కూర్చుంటుంది, 'మా ఆవిడ ఊరికి వెళింది. ఎక్కడ పెట్టిందో నాకు తెలీదు' అని చెప్పండి. చిన్న చిన్న సరుకులేమీ చేతి కందేలా పెట్టకండి. లెక్కా అదీ ఎక్కడపడితే అక్కడ పడవెయ్యకండి." బండి కదులుతూంటే, మైథిలి నాతో అన్న ముక్కలివి.

అటు తల్లి ప్రాణంమీదికి వచ్చి వెళుతూంటే

కూడా సుబ్బులు ఎక్కడ తన సంసారాన్ని గుల్ల చేసి పెట్టేస్తుందోనన్న చింతే నా ఆవిడకి! ఇంకా నయం, అంతటితో సరిపుచ్చింది!

ఆ సమయంలో అదేనా ఉండవలసిన చింత? అమ్మకు సంపూర్ణారోగ్యం సత్వరం చేకూర్చు భగవంతుడా అని వెయ్యిదేవుళ్ళకి మొక్కుకుంటారా? లేక, తను తిరిగి వచ్చేసరికి ఇంట్లో ఉన్న ఉప్పూ మిరపకాయలూ సుబ్బులు ఎక్కడ ఊష్ కాకీ చేసేస్తుందోనని భయపడి బెంగపెట్టుకుంటారా? వింత మనుషులూ, విచిత్ర మనస్తత్వాలూను!

"అక్కయ్యగారూ! అక్కయ్యగారూ!"

వంటింట్లో నేను కాయగూరలు తరుక్కుంటూంటే సరాసరి అక్కడికి వచ్చేసింది సుబ్బులు.

నాకు నవ్వాగలేదు.

లుంగీపంచె కట్టుకున్న అక్కయ్యగార్ని చూసి నాలిక కరుచుకుని గోడచాటుకు తప్పుకుంది సుబ్బులు.

"లేదండీ! వాళ్ళమ్మగారికి ప్రమాదంగా ఉందని వీరటు అలా వెళ్ళగానే టెలిగ్రాం వచ్చె. ఇప్పుడే రైలెక్కించి వచ్చాను."

"అయ్యో పాపం! అలాగా అండీ! అన్నీ మంచి వాళ్ళకే వస్తాయి." సుబ్బులు సానుభూతి వచనాలు పలికింది.

కొంచెంసేపు మా ఇద్దరి మధ్య మౌనం ఏర్పడింది.

"మీకేమైనా కావాలా?" ఏమీ అక్కర్లేకుండా ఎందుకు వస్తుందని అడిగాను.

"అబ్బే, ఏమీ వద్దండీ ... ఈ పుస్తకం ఇచ్చేదాం అని వచ్చానంతే."

ఆ క్రితంరోజునే మా దగ్గిర పట్టుకువెళ్ళిన పత్రిక కాపీ అక్కడ పెట్టేసి వెళ్ళిపోయింది సుబ్బులు.

"కథ మీకు నచ్చిందా?" అని నే నడగా లేదు; "చాలా బాగుం"దని ఆమె చెప్పా లేదు.

'పుస్తకంమీద వంకకాని, ఏ వస్తువైనా అక్కర్లేక పోవటం ఏమిటి? మగాణ్ణని మొగమాటంపడి వెళ్ళిపోయిందో ఏమో! ఇంట్లో బియ్యం అవీ ఏమున్నా అయిపోయాయేమో?' సుబ్బులు వెళ్ళిపోయినందుకు నొచ్చుకున్నాను నేను. కాని, నేననుకున్న ఆమె మొగమాటం ఆవేళకే పరిమితం అయింది.

మరునాటినించి మళ్ళీ మామూలుగా మైథిలి ఉన్నప్పుడు వచ్చినట్లే రావటం, అదీ ఇదీ కావాలని అడిగి పట్టుకువెళ్ళడం యథావిధిగా జరుగుతూండేవి.

ఏం చేస్తుంది మరి? సుబ్బుల్ని అనుకుని ఏం ప్రయోజనం? తెల్లవారితే ఆ తాగుబోతు మొగుడి మొహాన అప్పు అడిగి పట్టుకువచ్చో, ముష్టెత్తి పట్టుకువచ్చో ఏదో ఇంత వండి పడవెయ్యకపోతే ఊరుకోడు. అదీకాక, ఎవరి మాట ఎలా ఉన్నా ఇంట్లో ఆ కుర్రాడి కోసం అయినా ఏదో ఇంత చారూ అన్నం అయినా వండి పడెయ్యాలా మరి?

ఆరోజు ఆదివారం. సెలవుగదా, ఇప్పటినించి వంటకు అంత తొందరేం ఉండదని, మరో కప్పు కాఫీ కాచుకు తాగి, కుర్చీలో కూర్చుని ఏదో రాసుకుంటున్నాను.

గుమ్మంలో గాజుల గల వినిపించి, సుబ్బులేనని అనుకుని వంగి వీధి తలుపు వంక చూశాను.

నా కళ్లను నేను నమ్మలేకపోయాను! వెనకటి సుబ్బులు కాదు. సౌందర్యరాశి! పుత్తడిబొమ్మ! అమరశిల్పులు మలిచిన అపురూప సజీవ శిల్పసుందరి!

మల్లెపువ్వులాంటి తెల్లటి చీర కట్టుకుంది. దానిమీద ఎర్రరంగు జాకెట్టు తొడుక్కుంది. పాయలుగా తీసి జడవేసి అల్లుకోకుండా జుట్టు అంతా మెలిపెట్టి చుట్టి, పాము చుట్టలా సిగ చుట్టుకుంది. సిగలో మల్లెపూలచెండు అర్ధచంద్రాకారంలో తురుముకుంది. ఫాలభాగాన పావలాకాసంత ఎర్రని బొట్టు చక్కగా తీర్చి దిద్దుకుంది.

నా కన్ను చెదిరిపోయింది! కళ్ళప్పగించి అలాగే చూస్తూ ఉండిపోయాను.

ఆ మనోహరమూర్తి నా చూపులకు సిగ్గుపడిపోయి తల పక్కకు తిప్పివేసుకుంది.

"ఫరవాలేదు. ఇలా లోపలికి రండి. ఏం కావాలి మీకూ?" అన్నాను, ఆమెకు కొంచెం ధైర్యాన్ని కలగజేస్తూ.

అవనతవదనంలోనే అడుగులు వేసుకుంటూ వచ్చి గుమ్మం దగ్గిర నుంచుని గోడ మూలను కొనగోటితో గీరుతూ "రెండు రూపాయలుంటే ఇస్తారేమో అని వచ్చానండి. ఈవేళ మావాళ్లింటికి వెళుతున్నాను" అంది.

"అలాగే" నని, టేబిల్‌మీద ఉన్న అయిదు రూపాయల నోటు తీసి చేత్తో పట్టుకుని, చిన్న నవ్వు నవ్వుతూ చెయ్యి ముందుకి చాచాను, ఇవ్వబోతూ.

> విజ్ఞానం ఉన్నదని గర్వించడం అంతటి అజ్ఞానం వేరొకటి లేదు.
>
> — జెరెమి టేలర్

అది నా మామూలు నవ్వుకాదు. రచయితగా నిత్యము నవ్వే హుందాపూరితమైన, గంభీరమైన నవ్వు కాదు. అందులో ఏదో వెకిలితనం వెక్కిరిస్తున్నట్లనిపించింది.

"మీ ఋణం తీర్చుకోలేనండి!" అవనత శిరస్కగానే చెయ్యి చాచిందా మనోహరసుందరి.

'అందుకోరా చెలికాడా!
అందాల రాశినిరా!
ఆనందాల సీమనురా!
అనుభవించ రారా!
అంతులేని సుఖభోగాలు!'

ఆ నవ్వనితో నా హృదయవీణాతంత్రులను నాజూకుగా మీటుతూ, గానం చేస్తూ నన్ను ఆహ్వానిస్తున్నట్టు అనిపించింది. అంతర్గతమైన అజ్ఞాతశక్తులేవో వివశుణ్ణి చేసి నన్నెందుకో ప్రేరేపించాయి. ఎక్కడున్నానో, ఏం కలలు కంటున్నానో తెలియదు నాకు. ఎదురుగా అపురూపమైన అందచందాలతో అలరారుతున్న శరీరం తప్ప నా కంటికేం కన్పించటంలేదు. నా సర్వస్వం ఆమెమీద లగ్నం అయిపోయింది. ఇంద్రియాలలో అర్థంకాని వాంఛలు ఉరకలు వేస్తున్నాయి ఓపక్క! ఊహాలదాహంతో ఊపిరి సలపటంలేదు ఇంకోపక్క!

"ఋణం తీర్చుకోగలవు, సుబ్బులూ!" నాచిన సుబ్బులు చేతిలో అయిదు రూపాయల కాగితాన్ని పెట్టి, ఆమె చేతిని నా చేత్తో ఒత్తిగట్టిగా పట్టుకున్నాను. 'సుబ్బులూ!' అని ఆమెను పేరుతో సంబోధించటం అదే తొలిసారి.

కంగారు పడిపోతూ సుబ్బులు తల ఎత్తి గాభరాగా చూస్తూ, పెనుగులాడి తన చేతిని నా పట్టునుండి విడిపించుకుంది. ఆ పెనుగులాటలో చేతిగాజు ఒకటి పగిలి పదిముక్కలై అవి నేలమీద గలగల రాలాయి. ఆమె మొహం జేవురించింది. గుడ్లనిండా నీరు కుక్కుకుంది. నఖశిఖపర్యంతం వణికిపోతూంది.

సుబ్బులు స్థితి చూసి ఒక్కసారి నా గుండెలు దడదడలాడిపోయాయి. కాళ్ళూ చేతులూ కంపించాయి. కళ్లు చీకట్లు కమ్మాయి. క్షణంలో నాకేమైంది? నేనేం చేశాను? అర్థంకాని అయోమయ స్థితి నాది.

"గత్యంతరం లేక అడిగిందల్లా లేదనకుండా అంతో ఇంతో ఇచ్చి ఆదుకుంటున్నారని ఆశ్రయించాను రచయితలకు వెన్నలాంటి హృదయం, వెన్నెల్లాంటి అంతఃకరణ, సువిశాలమైన దృక్పథం ఉంటాయనీ, ఏ మూల ఏ మనిషి ఎలాంటి పరిస్థితుల ప్రభావాల ఊబిలో ఎలా కూరుకుపోయి పతనమైపోతున్నదీ గ్రహించగలిగే ఔదార్యం, సాధ్యమైతే సమస్యల్ని సానుభూతితో చిత్తశుద్ధితో పరిష్కరించి పెట్టే ఉత్తమసంస్కారం అవీ ఉంటాయనీ ఆశించాను. లేనిదాన్నని, అయినదానికీ కానిదానికీ చెయ్యి చాచానని, శీలాన్నికూడా అమ్ముకుని అవినీతిగా బతికే ఆడదాన్నని అపార్థం చేసుకుంటారనుకోలేదు...

"అక్కగారికి తన శీలంపట్ల ఎంత పవిత్రతా భావం ఉంటుందో, నాకూ అంతే ఉంది. ఎట్టి పరిస్థితిలోనైనా తన భార్య పునీతంగా ఉండాలని ప్రతిభర్తా ఎలా కోరుకుంటాడో, అలాంటి భర్తే నాకూ ఉన్నారు. నా జీవితంలో ఎప్పటికైనా మంచిరోజులంటూ వస్తే మీ ఋణాన్ని తీర్చుకోకపోను. సెలవు!"

అయిదు రూపాయల నోటు నేలమీద రాలి, పగిలిన గాజు ముక్కల పక్కలో చేరి, 'నీ అవినీతికి చిహ్నాన్ని నేను!' అని అపహాస్యం చేసింది నన్ను.

నా కనుపాపలో వెలుగురేఖ కనిపించింది.

'నిజం! సుబ్బులు చెప్పింది అక్షరాలా నిజం! నా హృదయంలో వెన్న లేదు, విషం! అంతఃకరణ వెన్నెలలాంటిది కాదు, అమావాస్య చీకటిలాంటిది! సువిశాలమైన దృక్పథం కాదు నాది, ఇరుకైన గుడ్డి మానసిక కుహరం! జీవితం లోతుపాతుల్ని చూసే శక్తి నాలో లేదు. సంకటాలలో ఇరుక్కుని పతనమైపోతూన్న సాటి మానవులను సానుభూతితో అర్థం చేసుకునే ఉదారస్వభావం, సంస్కారం నాలో లేవు. పలుగురికి బోధించిన నీతి స్వయంగా పాటించలేని అసమర్థుణ్ణి, అవినీతిపరుణ్ణి! నాడు రచయితగా నాకున్న అర్హతలన్నీ నేడు ఒక అకార్యానికి ఆహుతి అయిపోయాయి.

'నాడు రచయితనని పొంగిపోయాను. నేడు రచయితను కానని కుంగిపోతున్నాను. నేను రచయితను కాను! రచయితను కాను! కాను!' ★